క్లుప్తంగా

స్వచ్ఛ తెలంగాణగా తీర్చిదిద్దాలి



ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, స్థానికులు

పాల్వంచ: తెలంగాణ రాష్ట్రాన్ని స్వచ్ఛ తెలంగాణగా తీర్చిదిద్దాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ నినాదంతో 'స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్'లో భాగంగా ఆదివారం పట్టణంలోని రాతి చెరువు కట్టను శుభ్రం చేసి మొక్కలు నాటారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణను పరిశుభ్ర రాష్ట్రంగా నిలబెట్టాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో డీఈ మురళీ, సింధు తపస్వీ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు, పర్యావరణ ఇంజనీర్ ఎండీ.ఫరీద్, రాము పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

పాల్వంచరూరల్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధి పెద్దమ్మతల్లి ఆలయంలో నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూక్యా సీతారాంనాయక్, పానిశెట్టి వెంకటేశ్వర్లు, భూక్యా రవినాయక్, మాలోతు గాంధీ, గంధం నాగేంద్రప్రసాద్ గౌడ్, వెంకట్‌రెడ్డి, ధర్మసోత్తు సీతారాంనాయక్, మాలోతు ప్రశాంత్, నరేందర్, వెంకటేష్, జట్టి అజయ్, ప్రదీప్, వినోద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



పర్యవేక్షిస్తున్న జెడ్పీ సీఈఓ విద్యాలత

చుంచుపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు చుంచుపల్లి మండలంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. ఆదివారం మండల ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈఓ ఎం.విద్యాలత రామాంజనేయ కాలనీ, విద్యానగర్ కాలనీ, బాబు క్యాంప్, చుంచుపల్లి తండా గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు. మాట్లాడుతూ.. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో శ్రమదానాలు, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి చెత్త సేకరణ, రోడ్లు శుభ్ర పరుచుట, కాలువల పూడిక తీయుట, పిచ్చి చెట్లను తొలగించుట, బ్లీచింగ్ చల్లుట వంటి పనులను ప్రతి రోజూ నిర్వహించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ మంద మంగమ్మ, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, సర్పంచులు మాలోతు ధనలక్ష్మి, సరిత జ్ఞానమూర్తి, వాసిరెడ్డి మురళి, కార్యదర్శులు సత్యనారాయణ, అజ్మీరా ఇందిరా, బొంతు బాబురావు, వెంకటేశ్వరరావు, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి

ఇల్లెందురూరల్: పారిశుద్ధ్యంపై పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపాలని డీఎల్‌పీఓ రాజీవ్ కుమార్ అన్నారు. ఒడ్డుగూడెం గ్రామపంచాయతీలో ఆదివారం చేపట్టిన స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. డంప్ షెడ్లు, క్రీడా ప్రాంగణాలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను గ్రామస్తులు శ్రమదానం చేసి తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1988 - 89 బ్యాచ్ విద్యార్థులు

పాల్వంచ: పాల్వంచలో శ్రీరామకృష్ణ విద్యాలయంలో 1988-89లో పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. శనివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్‌లో కలుసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. 34 సంవత్సరాల తర్వాత ఈ సమ్మేళనానికి అమెరికా, సింగపూర్, కెనడా, వివిధ రాష్ట్రాల్లో స్థిరపడిన వారంతా హాజర్ కావడం విశేషం. పాల్వంచ కేటీపీఎస్ నుంచి అత్యధికంగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాదెండ్ల భవానీ, సంధాని, ప్రేమ్, శ్రీదేవి, మాధవి, జ్యోతి, సీతామాలక్ష్మి, విద్యుల్లత, చిరునోముల ప్రసాద్, బూర్గుల భాస్కర్, మనీ, ఆర్.రమేష్, శరత్ కుమార్, వెంకటరామారావు, ఉపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ జాతీయ జెండా ఎగరవేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. మాట్లాడుతూ.. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు తెలంగాణ పరిణామం చెందిన రోజు సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి స్వశక్తితో ఎదుగుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. గత పాలకుల విధానాల వల్ల అడుగడుగున నష్టాన్ని చవిచూసిన తెలంగాణ ప్రాంతం నేడు గణనీయమైన మార్పులతో అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు. బీళ్లగా ఉన్న నేలంతా నేడు సిరులు పండించే స్థాయికి ఎదిగిందని, అందుకు ముఖ్యమంత్రి ముందుచూపే కారణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు నేడు దేశానికి ఆదర్శంగా మారాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రజలంతా సమైక్యతతో ముందుకు సాగుతూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



ఇల్లెందు: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ తదితరులు

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయితీలోని 6వ బెటాలియన్ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కమాండెంట్ శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15 తేదీన స్వాతంత్ర్యం వచ్చిందని, హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం 1948 సెప్టెంబర్ 17 తేదీన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నిజాం తన రాచరిక పాలన వల్ల ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసే వాడన్నారు, ఈవిషయం తెలుసుకున్న అప్పటి హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం సైన్యాన్ని ఆపరేషన్ పోలో చర్యతో అణిచి వేచి హైదరాబాద్ తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఆర్ నాగేశ్వరరావు, ఎమ్ నాగభూషణం, ఆర్ఐలు, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఇల్లెందు జేకే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే హరిప్రియ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా ఎందరో వీరులు పోరాడి తమ ప్రాణాలను అర్పించారని, వారి పోరాట ఫలితంగా నైజాం సేనలు భారత పాలకులకు లొంగిపోయారని తెలిపారు. అదే నేటి విలీనం అన్నారు. కార్యక్రమంలో కొక్కు నాగేశ్వరరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, నెమలి ధనలక్ష్మి, గిన్నారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంరూరల్: చాతకొండ 6వ బెటాలియన్‌లో...



కొత్తగూడెంఅర్బన్: జాతీయజెండాకు వందనం చేస్తున్న దిండిగల రాజేందర్

డిగ్రీ కళాశాలకు వీడిన గ్రహణం

సాక్షి ఎఫెక్ట్..

ఇల్లెందురూరల్: నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) తనిఖీలలో మెరుగైన గ్రేడింగ్ పాయింట్లు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వరుసగా రెండో దఫా పీఎం ఉషా నిధుల మంజూరు జాబితాలో చోటు దక్కకపోవడంపై 'ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై చిన్నచూపు' శీర్షికతో ఈ నెల14న 'సాక్షి' లో ప్రచురితమైన కథనంతో వెలుగులోకి తెచ్చింది. దీంతో ఉన్నత విద్యాశాఖలో కదలిక వచ్చింది. కళాశాలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నేరుగా ఉన్నత విద్యాశాఖ అధికారులతో చర్చించారు. దీనికి తోడు కళాశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు దిండిగల రాజేందర్, పులిగళ్ల మాధవరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పోలరపు పద్మ, అధ్యాపకులు ఎమ్మెల్యే ఆదేశంతో నేరుగా ఉన్నత విద్యాశాఖ అధికారులను కలిసి పీఎం ఉషా నిధుల మంజూరుకు కళాశాలకు ఉన్న అర్హతలను సమగ్రంగా వివరించడంతోపాటు నివేదికలను అందజేశారు. ఆయా పరిణామాలతో ఉన్నత విద్యాశాఖ అధికారులు నిధుల మంజూరు జాబితాలో ఇల్లెందుకు చోటు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 62 డిగ్రీ కళాశాలలకు చోటు దక్కగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లెందుతోపాటు మణుగూరు, పాల్వంచ, భద్రాచలం డిగ్రీ కళాశాలలకు జాబితాలో చోటు దక్కింది.

సమష్టి కృషి ఫలితంగానే..



కళాశాలకు దూరమౌతున్న పీఎం ఉషా నిధుల మంజూరు వ్యవహారంలో అధ్యాపక బృందం, కళాశాల అభివృద్ధి కమిటీ సమష్టి కృషి, ఎమ్మెల్యే హరిప్రియ సహకారం ఫలితంగానే తిరిగి జాబితాలో చోటు సాధించుకున్నాం. కళాశాలకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగులోకి తెచ్చిన 'సాక్షి' పత్రికకు ధన్యవాదాలు.

– డాక్టర్ పోలారపు పద్మ, ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల, ఇల్లెందు

ఘనంగా విశ్వకర్మ జయంతి

జూలూరుపాడు: సృష్టికర్త విశ్వకర్మ జయంతిని ఆదివారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో సంఘం జెండాను మండల అధ్యక్షుడు తిప్పర్తి శివ ఆవిష్కరించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూసాల శ్రీనివాసాచారి, సున్నం పిచ్చాచారి, సున్నం ప్రసాద్, మహదేవ వెంకటేశ్వర్లు, యలబాక ముత్తాచారి, యలబాక వెంకటేశ్వర్లు, కాసర్ల మంగయ్య పాల్గొన్నారు.



జూలూరుపాడు: విశ్వకర్మ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం సందర్భంగా మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వామివారిని ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ధురుసోజు వైకుంఠనాథ్, కోశాధికారి వీరాచారి, శ్రీపాద సత్యనారాయణ, తుమ్మనపల్లి దామోదరాచారి, అనుగోజు రామచంద్రయ్య, బండారు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

సింగరేణిలో కార్మిక దినోత్సవం



సింగరేణి(కొత్తగూడెం): జెండా ఆవిష్కరిస్తున్న మాధవనాయక్

సింగరేణి(కొత్తగూడెం): బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను బీఎంఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భగవాన్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఈరోజు జాతీయ కార్మికుల దినోత్సవం నిర్వహించామని ఆ సంఘం జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... భగవాన్ విశ్వకర్మ భారతదేశంలోని కార్మికులకు ఆదర్శవంతంగా అనేక వ్యవసాయ పనిముట్లను, భవన నిర్మాణాల పనిముట్లను మానవజాతికి అందించారన్నారు. కార్మికులకు ఆదర్శవంతమైన నిర్మాణాలు చేసినందుకుగాను బీఎంఎస్ ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక దినోత్సవం నిర్వహించినట్లు చెప్పారు. ఎం.శ్రీనివాస్, కాసర్ల మోహన్, రామ్‌సింగ్, ఉదయ్, మోహన్, రాజమౌళి, టీవీసూరి పాల్గొన్నారు.

ఇల్లెందు: విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినం సందర్భంగా ఆదివారం జేకే ఓసీ వద్ద బీఎంఎస్ జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు నాయిని సైదులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఆశయాలను వివరించారు. అలాగే తెలంగాణ విమోచన దినం గురించి వివరించారు. సమావేశంలో పవన్‌కుమార్, రాజశేఖర్, శశికుమార్, వై.నాగేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ పుట్టినరోజు



చుంచుపల్లి: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

చుంచుపల్లి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు ఆదివారం కొత్తగూడెంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అగర్వాల్ ఆధ్వర్యంలో బూడిదగడ్డలోని స్నేహలత–సంధ్యాలత అనాథ శరణాలయంలోని వృద్ధులు, చిన్నారులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, శ్రీనివాస్, బండారు యాదగిరి, గుమలాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ)లో ఆదివారం మహిళా కార్మికులకు బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొగిలిపాక నర్సింగరావు, ఆనందరావు, సింగర్ శ్రీనివాస్, కొలువూరి శ్రీనివాస్, నరసయ్య, కొత్తురు శ్రీనివాస్, దాసరి శ్రీను, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సర్టిఫికెట్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెంఅర్బన్: మైనారిటీ హోదా సర్టిఫికెట్లు జారీ చేసే బాధ్యత తహసీల్దార్లకు అప్పగిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్, ఎంసెట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశాల్లో కౌన్సెలింగ్‌కు మైనారిటీ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని, గతంలో ఈ సర్టిఫికెట్ విద్యార్థులు వారు చదివిన పాఠశాలల నుంచి పొందేవారని, రెవెన్యూ శాఖ శనివారం విడుదల చేసిన ఉత్తర్వులో తహసీల్ నుంచే ఈ సర్టిఫికేట్ పొందే అవకాశం కల్పించారని వివరించారు. దరఖాస్తుతో పాటు ఓసీ, బీసీ–సీ, బీసీ–ఈ, బీసీ–బీ కుల సర్టిఫికెట్‌తో పాటు, 10వ తరగతి టీసీ, ఆధార్, రేషన్ కార్డు, నీట్, ఎంసెట్ ర్యాంక్ కార్డు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. మైనారిటీ సర్టిఫికెట్ ఉంటే నీట్, ఎంసెట్‌లో ఫీజు రాయితీ ఉంటుందని, మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

జూలూరుపాడు: మాచినేనిపేటలో ఆదివారం సర్పంచ్ సపావట్ మంగి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కృషితో డీఎంఎఫ్ నిధులు రూ.36 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ రాందాస్, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సపావట్ నరేష్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, గ్రామస్తులు మల్లెల నాగేశ్వరరావు, కృష్ణయ్య, వస్రాం, వెంకటేశ్వర్లు, సంతోష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న సభ్యులు

జూలూరుపాడు: విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం జూలూరుపాడులో జరిగింది. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా యలబాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా సున్నం పిచ్చాచారి, కాసర్ల నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా సున్నం శేఖరాచారి, పవన్, చంద్రగిరి రమేష్, కోశాధికారులుగా పుసాల శ్రీనివాసాచారి, కాసర్ల మంగయ్య, మహిళా కార్యదర్శులుగా కాసర్ల పావని, పురిమెళ్ల విజయనిర్మల ఎన్నికయ్యారు.

అంగన్‌వాడీల సమ్మెను ఉధృతం చేస్తాం..

టేకులపల్లి: అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఏడు రోజులుగా సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, సమ్మెను ఉధృతం చేయనున్నట్లు సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.సారయ్య అన్నారు. ఆదివారం తహసీల్ ఆవరణలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు.

తెలంగాణ విమోచన దినోత్సవం

చుంచుపల్లి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం బీజేపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నాయి. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గడ్డపై ఏడో నిజాం ఏలుబడిలో జరిగిన రజాకార్ల పాలన ఈ నేలపై రక్తంతో రాసిన చరిత్ర అని పేర్కొన్నారు. నేడు ఆ చరిత్రను ఈ గడ్డపై పుట్టిన ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పైడిపాటి రవీందర్, లక్ష్మణ్ అగర్వాల్, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రవి నాయక్, బండారు యాదగిరి, శ్రీనివాస్, బడే రమేష్,మాలోత్ గాంధీ, సుభాష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: తెలంగాణ వియోచన దినోత్సవాన్ని ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నిజాంకు తెలంగాణ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ యోధుల ఆకాంక్షలకు అనుగుణంగా భారత ప్రభుత్వం తెలంగాణ వియోచన దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చింతల చెరువు శ్రీనివాసరావు, మానుపూరి ప్రభాకర్, ఎ.నాగేశ్వరరావుగౌడ్, గంగపూరి దుర్గాప్రసాద్, సందీప్‌కుమార్, రంజిత్ కుమార్, బి.క్రాంతికుమార్, బట్టుశివ, టి.కళ్యాణ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణ కార్యాలయం, ఆయా వార్డులలో జాతీయ జెండాలు ఎగురేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొల్లి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి రజాకార్ల నుంచి విముక్తి కోసం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలుపుటకు అనేక మంది పోరాడి అమరులైనట్లు తెలిపారు. వారి త్యాగ ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని కలిపిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతుందన్నారు. శివకుమార్ ఖండేల్‌వాల్, రేవళ్ల నాగరాజు, మావునూరి మాదవ్, మిరియాల వెంకటేశ్వర్లు, దోమల మహేశ్వర్, వంశీధర్‌గౌడ్, పయప్రకాష్, వెంకటేశ్వర్లు, బాలకిషన్ ఖండేల్‌వాల్, రాములోనియా, రాజేశ్వరరావు, సతీష్ ఖండేల్‌వాల్, బుచ్చిరాజం పాల్గొన్నారు.



చుంచుపల్లి: బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న నాయకులు



ఇల్లెందు: జెండాకు వందనం సమర్పిస్తున్న బీజేపీ నేతలు



పాల్వంచరూరల్: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న నాయకులు

మట్టి గణేష్ ప్రతిమల పంపిణీ

చుంచుపల్లి: తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీర్ రవీందర్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత, ప్రజలందరూ మట్టి గణపతులనే పూజించాలని సూచించారు. తద్వారా జల కాలుష్యం కాకుండా నివారించాలని పిలుపునిచ్చారు.



చుంచుపల్లి: పంపిణీ చేస్తున్న అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో, కార్పొరేట్ కార్యాలయంలో ఈనెల 18న వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఆదివారం సింగరేణి అధికారులు మట్టి గణేష్ ప్రతిమలను పంపిణీ చేశారు. కార్పొరేట్ వెల్ఫేర్ జీఎం కట్టా బసవయ్య, ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెంరాజు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

పాల్వంచరూరల్: వినాయకచవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే రంగు వినాయక విగ్రహాలను వాడకుండా మట్టి విగ్రహాలను పూజించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్ కోరారు. స్థానిక పట్టణంలో ఆదివారం గణేష్ ఉత్సవ కమిటీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ రంగా కిరణ్ మాట్లాడారు. కార్యక్రమంలో చింతలచెరువు శ్రీనివాసరావు, టి.రాములునాయక్, గడిదేసి వెంకటేశ్వర్లు, ఆకుల నాగేశ్వరరావుగౌడ్, అలువాల సందీప్, గంగపురి దుర్గాప్రసాద్, కటికల రంజిత్‌కుమార్, బొమ్మగాని క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'విజయభేరి'కి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జూలూరుపాడు: హైదరాబాద్ వెళ్తున్న నాయకులు



ఇల్లెందు: సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వెళ్లిన వారిలో లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్ మంగీలాల్, దుద్దుకూరి మధుసూధన్‌రావు, బొడ్డు కృష్ణయ్య, నర్వనేని పుల్లారావు, నున్నా కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, చాపలమడుగు నరసింహారావు, లకావత్ లచ్చు నాయక్, బానోత్ బాబు, సాయిల కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తాళ్లూరి అచ్చయ్య, గుగులోత్ రాంబాబు, గుగులోత్ ప్రియాంక, గోపు రామకృష్ణ, బానోత్ కిషన్, వాంకుడోత్ కిషన్ నాయక్, కొమ్మినేని రాంబాబు, బానోత్ వెంకటేష్, మంగూ నాయక్, బాసి ఉన్నారు.

కొత్తగూడెంరూరల్: హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నుంచి వంద కార్లలో ఆదివారం ఉదయం నాయకులు బయలు దేరాయి. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ సభ్యుడు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మోత్కూరు ధర్మారావు, అల్లాడి నరసింహారావు, కసనబోయిన భద్రం, గడ్డం రాజశేఖర్, అజ్మీర సురేష్‌నాయక్, ఎల్లంకి వెంకటేశ్వరరావు, మొహమ్మద్ గౌస్, కాపా శ్రీను, బట్టు మురళి, మదు, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

సాయుధ పోరాటం కమ్యూనిస్టులదే..

సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సం జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ.. సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటంలోకి తీసుకొచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. సెప్టెంబర్ 17న ప్రజా ఉద్యమకారులను ఎన్‌కౌంటర్లు చేసి ప్రజలు సాధించుకున్న భూములను తిరిగి రజాకార్లకు, భూస్వాములకు అప్పచెప్పిన చరిత్ర ఉందన్నారు. ఈ సందర్భంగా అమర వీరులకు నివాళులర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



టేకులపల్లి: సీపీఎం కార్యాలయంలో సాయుధ పోరాట అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు



సింగరేణి(కొత్తగూడెం): జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దమ్మాలపాటి శేషయ్య